



పాఠం

# 15. తెలంగాణ రాష్ట్రం

తెలంగాణ రాష్ట్రం జూన్ 2, 2014న ఏర్పడింది. పది జిల్లాలతో కూడిన మన తెలంగాణ, భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది (ప్రస్తుతం మన రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి). ఆ రోజు మనందరికి పండుగ రోజు. ప్రజలంతా సంతోషంతో ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. పటాకులు పేలుస్తూ, మిఠాయిలను పంచుకుంటూ, రంగులను చల్లుకుంటూ, ఎంతో ఉత్సాహంగా ఊరేగింపులు తీశారు.

మన తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాలలో ఆ రోజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయగీతం పాడుతూ అందరు జెండాకు వందనం చేశారు. తెలంగాణ పాటలు, దేశభక్తి గేయాలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

మన తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది పోరాటాలు చేశారు. ఎంతో మంది ప్రాణాలను కూడా అర్పించారు. వాళ్లందరి త్యాగంతోనే మన తెలంగాణ ఏర్పడింది. అందుకే మనం కలిసి నడుద్దాం, బంగారు తెలంగాణని నిర్మించుకుందాం.



SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి



(అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజున ఏం చేస్తారు?

(ఆ) మీరు మీ బడిలో పాడే దేశభక్తి గేయం పాడండి.

(ఇ) తెలంగాణ వచ్చిన రోజు సంబురాలను జరుపుకున్నట్లు, ఇంకా ఏ సందర్భాలలో జరుపుకుంటాం?

(ఈ) జాతీయ జెండాను మీ ఊరిలో ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ ఎగురవేస్తారు?



## చదువండి

(అ) కింది పదాలు పాఠంలో ఎక్కడెక్కడ ఉన్నవో గుర్తించండి.

తెలంగాణ, మిఠాయిలు, జాతీయగీతం, హైదరాబాదు, త్యాగం

(ఆ) పాఠంలో ఒత్తు అక్షరాలు వచ్చిన పదాలు చదువండి. వాటి కింద పెన్సిల్‌తో గీత గీయండి.

(ఇ) పాఠంలో ఒక అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు ఏవి? ఒక అక్షరానికి వేరే అక్షరం ఒత్తుగా ఉన్న పదాలు ఏవి? పట్టికలో రాయండి.

| అదే ఒత్తు | వేరే ఒత్తు |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |

SCERT TELANGANA

**(ఈ) కింది పదాలు చదువండి.**

| | | | | |
|---|---|---|---|---|
| పాలపిట్ట | కట్క | ఉషస్సు | ఉత్సాహం | శబ్దం |
| అవ్వ | సర్వ | చెల్లెలు | దగ్గ | అర్థం |
| పొట్లకాయ | పొట్టేలు | రిజిస్టరు | రత్నం | సూర్యుడు |
| ఉయ్యాల | చక్కెర | రాట్నం | దువ్వెన | పర్వతం |
| పుస్తకం | ఖర్చు | కల్పన | గుమ్మడికాయ | జమ్మి చెట్టు |
| కర్పూరం | కల్యాణం | బల్బు | రాత్రి | చక్రం |
| పద్మ | ఖడ్గం | వస్తువులు | పల్టీలు | గట్క |
| గుడ్లగూబ | కచ్చురం | కట్లపాము | ముర్కులు | కల్వం |

**పై పదాలలో ఒక అక్షరానికి అదే అక్షరం ఒత్తుగా వచ్చినవి ఏవి? గీత గీయండి.**

**అదే విధంగా ఒక అక్షరానికి వేరే అక్షరం ఒత్తుగా వచ్చినవి ఏవి? '◯'చుట్టండి.**

**(ఉ) కింది పదాలు చూడండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**1.** నిద్ర **2.** వస్త్రం

- నిద్ర అనే పదంలో ఒత్తున్న అక్షరం ఏది? ..............................
- 'ద్ర'లో ఎన్ని ఒత్తులు ఉన్నాయి? ..............................
- 'ద్ర' లో ఉన్న ఒత్తు ఏది? ..............................
- రెండవ పదంలో ఒత్తులున్న అక్షరం ఏది? ..............................
- 'స్త్ర' లో ఎన్ని ఒత్తులు ఉన్నాయి? ..............................
- 'స్త్ర' లో ఉన్న ఒత్తులు ఏవి? ..............................

**(ఊ) కింది పదాల్లో రెండేసి ఒత్తులున్న అక్షరాలున్నాయి. వాటిని చదువండి.**

**రెండేసి ఒత్తులున్న అక్షరాలకు '◯' చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| వస్త్రం | రాష్ట్రం | ఇస్త్రీ | అస్త్రం | ఉష్ట్రపక్షి |
| మేస్త్రి | శాస్త్రం | జ్యోత్స్న | దస్త్రం | స్వాతంత్ర్యం |



## రాయండి

**(అ) కింది వాక్యాలలో గీత గీసిన పదం తప్పుగా ఉన్నది. సరైన ఒత్తు చేర్చి గీతల్లో రాయండి.**

1. రజనికి పరీక్షలో బాగా మారులు వచ్చినవి. ( ్ప, ్క, ్స )

.............................................................................................

.............................................................................................

2. బండికి చకాలు ఉన్నవి. ( ్క ్ర, ్మ )

.............................................................................................

.............................................................................................

3. శివ కథల పుసకం చదివాడు. ( ్య, ్త్ర, ్త )

.............................................................................................

.............................................................................................

4. పరు లో డబ్బు దాచుకుంటారు. ( ్స, ్వ, ్మ )

.............................................................................................

.............................................................................................

**(ఆ) మీ మిత్రుడి గురించి తెలుసుకొని రాయండి.**

1. పేరు .............................................................................

2. అమ్మ పేరు .............................................................................

3. నాయన పేరు .............................................................................

4. ఊరి పేరు .............................................................................

5. ఇష్టమైన పువ్వు .............................................................................

6. ఇష్టమైన రంగు .............................................................................

7. ఇష్టమైన ఆట .............................................................................



SCERT TELANGANA

(ఇ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| తూర్పున | ఏనుగు | చదివాడు |
| కాకి | ఛత్రి | ఉదయిస్తాడు |
| సర్కస్‌లో | వార్తా పత్రిక | పెట్టింది |
| వర్షానికి | గుడ్లు | వాడాలి |
| తాత | సూర్యుడు | ఉన్నది |

1. తూర్పున సూర్యుడు ఉదయిస్తాడు.
2. ......................................
3. ......................................
4. ......................................
5. ......................................



## సృజనాత్మకత

కింది బొమ్మకు రంగులు వేయండి. దాని గురించి రాయండి.



SCERT TELANGANA